క్లుప్తంగా

ధ్వజారోహణం



జనగామ: శ్రీరామ నవరాత్రి ఉత్సవాలను పుర స్కరించుకొని పట్టణంలోని 27 వార్డు పాత బీటు బజార్‌లో శనివారం ధ్వజారోహ ణ(ధ్వజస్తంభం గుంజనాటడం) కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు ప్రసాదశర్మ మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, చాం బర్ గౌరవ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, పోకల వేణు, ఐత శ్రీకాంత్, సోమ హనుమంత రావు, బచ్చు అశోక్, నందు బజాజ్, బుస్సా పాండు, చందా శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్టేషన్ మాస్టర్‌కు వీడ్కోలు



జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని రైల్వేస్టే షన్‌లో స్టేషన్‌మాస్టర్‌గా పని చేసి బదిలీపై వెళ్తున్న శ్రీహరిని శనివారం శాలువాలతో పలువురు సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షుడు జోగు భాస్కర్, శంకర్, రాజు, సాయిరాం, మధు పాల్గొన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత

నర్మెట: మండలకేంద్రంలోని వంగ మాధవి సుధాకర్ దంపతుల కుమార్తె స్వాతి, అమ్మా పురం గ్రామానికి చెందిన కుంటి విజయ పర్శయ్య కుమార్తెల వివాహాలు శనివారం జరిపించారు. కాగా, బీజేపీ రాష్ట్ర నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి అందించిన పుస్తెమెట్టె లను పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు వివాహానికి హాజరై అందించి వధూవరు లను ఆశీర్వదించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి పినింటి శ్రీనివాస్ రెడ్డి , కార్యదర్శి గంగం ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, కం దకట్ల ఉపేందర్, రాజు, గోలి రాజు, కొంరెల్లి, మోహన్, అశోక్, చిలుక కృష్ణ ఉన్నారు.

అనుమానితులకు బెదిరింపు

- రూ.10వేలు వసూలు చేసిన వైనం..?
- విచారణ జరుపుతున్న పోలీసులు

లింగాలఘణపురం: మండల పరిధి పటేల్‌గూ డెంలో ఇటీవల వ్యవసాయ మోటార్ల దొంగత నానికి పాల్పడినట్లు అనుమానిత వ్యక్తులు గ్రామస్తులకు దొరకడంతో వారికి రూ.50వేల జరిమానా విధించారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుండా గ్రామంలోనే పెద్దమనుషులు పం చాయితీ తీర్మానం చేశారు. ఆ విషయం ఓ చానల్ రిపోర్టర్‌కు తెలియడంతో గ్రామానికి చేరుకొని వీడియో చిత్రీకరించాడు. అనంతరం అదే గ్రామానికి చెందిన మరో యువకుడితో వెళ్లి వీడియో టీవీల్లో పెడుతామని సదరు వ్యక్తుల నుంచి రూ.10వేలు వసూలు చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సదరు మోటారు దొంగతనానికి పాల్పడినట్లుగా భావిస్తున్న వ్యక్తులను అదే గ్రామంలో మరిన్ని మోటార్లు ఎత్తుకెళ్లారని, మేకల దొంగతనానికి కూడా పాల్పడినట్లు దీనికి అంతటికి సదరు వ్యక్తులే కారణమని అవన్నీ ఇవ్వాలని ఒత్తిడి చేస్తు న్నట్లు సమాచారం. విషయం పోలీసులకు తెలియడంతో సదరు అనుమానిత వ్యక్తులను విచారిస్తున్నారు.

ఇష్టపడి చదవాలి



జనగామ రూరల్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పట్టణంలోని నెహ్రూపార్క్‌వద్ద గల సెయింట్ మేరీస్ పాఠ శాల ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్ వారిపైనే ఆధారపడి ఉందన్నారు. తాటికొండ జోసఫ్, పద్మశ్రీదేవి, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

బోరు మోటార్ వైర్లు దగ్ధం

రఘునాథపల్లి: మండలకేంద్రంలోని రైల్వే స్టేషన్ అబాదుకాలనీలో బచ్చు నర్సయ్య రైస్ మిల్లు వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో జీపీ బోరు మోటర్ వైర్లు దగ్ధమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి చుట్టూ వ్యాప్తి చెందాయి. దీంతో పంచాయతీ బోరు కేబుల్ వైరు, సర్వీస్ వైర్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అంతే కాకుండా హరితహరం మొక్కలు కాలిపోయాయి. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని సర్పంచ్ పోకల శివ కుమార్ పేర్కొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



జనగామ: అగాపే గుడ్ షెఫర్డ్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు



బచ్చన్నపేట: స్వయంపరిపాన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

జనగామ: పట్టణంలోని సంజయ్‌నగర్ అగాపే గుడ్ షెఫర్డ్ హైస్కూల్‌లో శనివారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. జయమని జాన్ ఆధ్వ ర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థు లకు పాఠాలు బోధించారు. డీఈఓగా అరవింద్, డిప్యూటీ డీఈఓగా కీర్తి రాణి, ఎంఈఓగా ధీరజ్, ఆర్జేడీగా ప్రవీణ్, కరస్పాండెంట్‌గా స్పందన, ప్రిన్సిపాల్‌గా విశాల్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా ప్రేమ్ సుందర్ వ్యవహరించారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని వాణీ హైస్కూ ల్ విద్యార్థులు ఉపాధ్యాయులై శనివారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ హెచ్ఎంగా గీతిక, డీఈఓగా స్టాలిన్, డిప్యూటీ డీఈఓగా సాయి సందీప్, ఎంఈఓగా వం శీకృష్ణ, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారని తెలిపారు. న్యాయనిర్ణేతలుగా పృ థ్వీరాజ్, రాజమౌళి, నర్సింహారెడ్డి వ్యవహరించి ఉత్తమ బోధన చేసిన వారికి బహుమతులు అం దజేశారు. మాక్ ఉపాధ్యాయులుగా శ్వేత, శ్రీలత, సౌజన్య, పర్వీన్, మమత, శారద, బాబు, రవళి, శైలజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పశుసంపదతో బహుళ ప్రయోజనం



లేగదూడలను పంపిణీ చేస్తున్న మహేశ్ అగర్వాల్

లింగాలఘణపురం: పశుసంపదతో రైతులకు బహుళ ప్రయోజనం కలుగుతుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగ ర్వాల్ అన్నారు. శనివారం మండలంలోని పటేల్ గూడెంలో పది మంది రైతులకు 20 లేగదూడలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేగదూడలు అవసరమైన వారికి ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణాలో చాలా మంది రైతులకు లేగదూడ లను పంపిణీ చేశామని చెప్పారు. ఫెడరేషన్ సూప రింటెండెంట్ దుర్గమ్మ రోజా, సర్పంచ్ పెండ్లి దేవేం ద్రమోహన్‌రెడ్డి, గోపేష్, రమేష్ పాల్గొన్నారు.

చెరువులను నింపాలని ధర్నా



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట: గోదావరి జలాలతో చెరువులను నిం పాలని శనివారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్య క్షుడు వంచ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గతేడాది ఈ సీజన్‌లో గోదావరి జలాలను అందించడంతో పం టలు సమృద్ధిగా పండినాయని, అలాగే ఈ సారి కూడా నింపాలని లేని పక్షంలో చేతికి వచ్చిన వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ధర్నా చేసిన నాయకులను పోలీసులు మండల కేంద్రం లోని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. నిడిగొండ శ్రీనివాస్, నారాయ ణరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, కరు ణాకర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, నరే ష్, శ్రీనివాస్. రాంరెడ్డి, మల్లేష్, అంజిగౌడ్, మహేం దర్, పాషా. రవి పాల్గొన్నారు

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న చందునాయక్

పాలకుర్తి టౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీహాల్‌లో ప్రజాసంఘాల మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక, కూలీల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాం గానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి చూపిస్తున్న గ్రామీణ ఉపాధి పథకానికి నిధులు కోత పెట్టిందని విమర్శించారు. కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న, సోమ సత్యం , ఎదునూరి మదార్, శ్రీలత, బాబు, కుమార్, రమే ష్, పద్మ, శివాని తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సతీ తులసి నాటకం



నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

చిల్పూరు: తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాను సారం చిన్నపెండ్యా లకు చెందిన చిందు యక్షగాన కళాకారులు ప్రద ర్శించిన సతీ తులసి నాటకం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. చిల్పూరు బుగులు వేంకటేశ్వర స్వా మివారి కల్యాణం మధ్యాహ్నం ముగియగానే గజవె ళ్లి వెంకన్న బృందం ప్రదర్శించిన నాటకాన్ని చైర్మన్ శ్రీధర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

బోనాలతో ఆలయానికి చేరుకున్న మహిళలు



దుర్గామాతకు బోనాలు

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లిలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయానికి గ్రామస్తులు శనివారం బోనాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. గ్రామస్తులు బోనాలను ఎత్తుకొని శివ సత్తుల పూనకాలతో, డప్పు చప్పుళ్ల మధ్య అంగరంగ వైభవంగా బోనాలను తీసుకెళ్లారు. గ్రామంలో అల్లర్లు జరుగకుండా ఎస్సై నవీన్‌కుమార్, సృజన్‌కుమార్‌ల ఆధ్వర్యం లో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల తార, నాయకులు పంజాల శ్రీధర్‌గౌడ్, గీస సం దీప్‌తోపాటు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న రవీందర్

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని సామాజిక సేవకులు, ఆర్టీఏ గంటా రవీందర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ప్రత్యేక అధికారిణి సుకన్య అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా రూ.16 వేలతో టేబుళ్లు, స్టేజీ బ్యాక్‌రౌండ్ ఫ్రేమ్, డెకరేషన్ క్లాత్, 23 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అం దజేశారు. అలేగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ రూ.10 వేలతో 20 నీల్‌కమల్ కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటకూరి కిష్టయ్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్

చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేటలో శనివారం రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీ చైర్మన్ పాగాల సంప త్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కందుల రఘుపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సంపత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ వార్డులో సీసీ రోడ్డు ఉండేలా చేస్తా నని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ ఎన్న కూస కుమార్, ఉప సర్పంచ్ రమేష్‌రెడ్డి, వార్డు సభ్యులు సురేష్, కళావతి, రత్నాకర్, వెంకట్‌రెడ్డి, ఉస్మాన్, జయపాల్‌రెడ్డి, రహీం పాల్గొన్నారు.

నేడు కొడకండ్లకు మంత్రుల రాక

కొడకండ్ల: మండలకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం అధ్య క్షుడు దేశగాని శ్రీశైలంగౌడ్, కార్యదర్శి దూలం సతీష్‌గౌడ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వ హించే కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, విరసనోళ్ల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. నాయకు లు, కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమా న్ని విజయవంతం చేయలని వారు కోరారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



మాట్లాడుతున్న రాజశేఖర్

జఫర్‌గఢ్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సంగ్రామ యాత్ర శనివారం జఫర్‌గఢ్, హిమ్మత్‌నగర్, తిమ్మా పూర్, తమ్మడపల్లి(జి) గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నద న్నారు. సోషలిస్టు మండల ఇన్‌చార్జ్ చింత ఎల్లస్వా మి, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, హరికృష్ణ, మహేం దర్, శ్రీనివాస్, ప్రశాంత్, రాజు, ఆశోక్, శశికుమార్, కిరణ్, వంశీ, పరమేష్, రాజు, శ్రీను పాల్గొన్నారు.

సంజయ్‌ను అరెస్టు చేయాలని ఫిర్యాదు



పాలకుర్తి టౌన్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై మహిళా దినోత్సవం సందర్భం గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పోశాల పవన్‌గౌడ్ అన్నారు. శనివారం ఎమ్మెల్సీ కవితను అవ మానించిన బండి సంజయ్‌ని అరెస్టు చేసి చట్టపరమైన చర్య తీసుకోవాలని పాలకుర్తి పోలీస్‌సేష్టన్‌లో ఎస్సై తాళ్ల శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు. నాయకులు పసుల వెంకటేష్, లవకత్ వెంకట్, నాగరాజు, పసులాది ప్రశాంత్, జోగు కుమార్ పాల్గొన్నారు.

నెల్లుట్ల వెంచర్లకు అక్రమంగా మట్టి తరలింపు



లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల సమీపంలో ఏర్పాటవుతున్న విచ్చలవిడి వెంచర్లకు ఇష్టారాజ్యంగా మట్టి అక్రమ తరలింపు జరుగుతుం ది. పటేల్‌గూడెం సమీపంలోని చౌటకుంటలో నుం చి రాత్రివేళల్లో జేసీబీలను ఏర్పాటు చేసి వందలాది ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్నారు. జనగామ పట్టణానికి సమీపంలో ఉన్న నెల్లుట్ల వద్ద అనేక వెం చర్లు డీటీపీసీ అనుమతులు ఉన్నాయని ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రోడ్లు వేసేందుకు మాత్రం అక్ర మంగా మట్టి తరలిస్తున్నారు. అందుకు రెవెన్యూ అధికారులు సహితం అనుమతులు ఇస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా నెల్లుట్లలోని చౌటకుంట సర్వే నంబర్ 626లో మట్టి తరలిస్తుండగా రైతులు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదని సదరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంట పరిధిలో ఉన్న 626 సర్వే నంబర్‌లో అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో రైతులు 100కు డయల్ చేసినట్లు సమాచారం. ఈ విషయంపై తహసీల్దార్ అంజయ్యను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ ఎత్తలేదు.

ఎమ్మెల్యే రాజయ్య రాజీనామా చేయాలి



జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి)లో నిరసన ర్యాలీలో మాట్లాడుతున్న ఎండి షబాన

జఫర్‌గఢ్: జానకిపురం సర్పంచ్ కుర్సపల్లి నవ్యను లైంగికంగా, మానసికంగా వేధింపులకు గురి చేసిన ఎమ్మెల్యే రాజయ్య వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబాన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐద్వా ఆధ్వర్యంలో శనివారం మండలంలోని తమ్మడపల్లి (జి)లో ఎమ్మెల్యే రాజయ్య తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్య బాధ్యతయుతమైన పదవిలో ఉండి మహిళలపై అనుచితంగా ప్రవర్తించడం దారుణమన్నారు. చొప్పరి వెంకటమ్మ, గుండె బోయిన రోజా, నక్క లక్ష్మి, రాపర్తి లక్ష్మి, వేల్పుల పద్మ, నక్క అనూష, నక్క శారద, సంధ్య, రజిత, పిచ్చమ్మ, శోభ, నీలమ్మ ఉన్నారు.

ఎమ్మెల్యే రాజయ్యపై చర్య తీసుకోవాలి

రఘునాథపల్లి: జానకీపురం మహిళా సర్పంచ్‌ను లైంగికంగా వేధింపులకు గురి చేసిన ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌టీపీ మండల అధ్య క్షుడు ముసిపట్ల నరేష్‌బాబు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని వైఎస్సార్ టీపీ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. బాధ్య తాయుతమైన స్థానంలో ఉన్న ఎమ్మెల్యే దళిత సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్‌తో వ్యవ హరించిన తీరు ఆక్షేపణీయమన్నారు. మ్మెల్యేపై విచారణ జరిపి బాధితురాలికి తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కేసు నమోదు

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో గొడవకు పాల్పడిన విషయమై అనగళ్ల భాను, రేండ్ల అరవింద్, రావుల దశరథం, అనగళ్ల ప్రశాంత్ అనే నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఘన్‌పూర్ శివారు పల్లగుట్ల క్రాస్‌రోడ్డు సమీపాన ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఘన్‌పూర్‌కు చెందిన అనగళ్ల సాగర్ పదో తరగతి చదువుతున్నాడు. కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థి ప్రీతమ్‌పాల్ ఈనెల 8న ఉదయం బాత్రూంకు వెళ్లేందుకు బకెట్‌లో నీరు తీసుకు రావాలని సాగర్‌కు చెప్పగా అతడు తీసుకెళ్లలేదు. దాంతో కోపంతో సాగర్‌ను ప్రీతమ్‌పాల్ చెంపపై కొట్టాడు. తనను కొట్టిన విషయమై సాగర్ ఘన్‌పూ ర్‌కు చెందిన తన సమీప బంధువు అనగళ్ల భానుకు చెప్పాడు. కాగా, అదే రోజున భాను, అరవింద్, దశ రథం, ప్రశాంత్‌లు సాగర్‌తో కలిసి ద్విచక్రవాహ నాలపై కళాశాలకు చేరుకుని ప్రీతమ్‌పాల్‌పై దాడి చేశారు. దాంతో ఉపాధ్యాయులు 100 నంబర్‌కు సమాచారం ఇవ్వగా స్థానిక పోలీసులు కళాశాలకు వచ్చి దాడికి పాల్పడిన నలుగురు యువకులను అరెస్టు చేశారు. అనుమతి లేకుండా కళాశాల ఆవర ణలోకి రావడం, ఉపాధ్యాయులు చెప్పినా వినకుం డా విద్యార్థిపై దాడి చేసిన సంఘటనపై ప్రిన్సిపాల్ కాళహస్తి ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'పైపులు వద్దు.. కాజ్‌వే నిర్మించండి'



పనులను అడ్డుకున్న రైతులు

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు వెళ్లే కెనాల్ రోడ్డులోని కంచనపల్లి శ్మశానవాటిక వద్ద కాంట్రాక్టర్ పైపులు వేసే పనులు చేపట్టగా స్థానిక రైతులు అడ్డగించి పైపులు వద్దు.. కాజ్‌వే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రతీ ఏటా భారీ వర్షాలతో గండిపడి పంట పొలాలపై ఇసుక మేటలు వేస్తుండంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. నష్టనివారణ కోసం కాజ్‌వే నిర్మించాలని రైతుల విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు కాగా శనివారం కాంట్రాక్టర్ తాత్కాలిక పనులు చేస్తుండగా పనులు అడ్డుకున్నారు. పైపులు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. దీంతో పను లు నిలిచిపోయాయి. ఉన్నతాధికారులు స్పందించి రైతుల నష్టనివారణకు శాశ్వత నిర్మాణం చేపట్టాలని రైతులు కోరారు.